సంభంధమైన కట్టడపురాయి నెం: 142

# మనము త్రాగుచుండగా, మనము ఎదుగుతాము

## (As we drink, we grow)

అందుకు యేసు ఈ నీళ్ళు త్రాగు ప్రతివాడును మరల దప్పిగొనును, నేనిచ్చు నీళ్ళ త్రాగువాడెప్పుడును దప్పిగొనడు; నేను వానికిచ్చునీళ్ళు నిత్యజీవమునకై వానిలో ఊరెడ్డి నీటి బుగ్గగా ఉండునని ఆమెతో చెప్పెను." (యోహాను 4:13-14). క్రీస్తు నీకొరకు చనిపోయాడు. మరియు లోకమునుండి నీవు క్రీస్తులోనికి మార్పిడి చేయబడ్డావు (1 కొరింధీ 1:30) మరియు నీకు అవసరమైన ప్రతిది, పరిశుద్ధాత్మ బాప్తిస్మము ద్వారా తిన్నగా నీలోనేయున్నది (కొలస్సీ 2:9-11, 1కొరింధీ 3:21-22) ఇప్పుడు నీవు చేయవలసిన ఒకే పని యేమనగా.. దాని నుండి త్రాగుటను ప్రారంభించుటయే. ఆ చెట్టుత్రాగుచుండగా, దాని ఆకులను, దాని మొగ్గలను, దాని ఫలములను ప్రతి సంవత్సరము బయటకు నెట్టుతుంది. దాని ఫలము నేలలోలేదుబీ కానిఫలము చెట్టులో యున్నది. కాని ప్రతిచెట్టు దానియూట నుండి త్రాగవలసియున్నది. వర్షము క్రిందికి పడుతుండగా, దాని నుండి త్రాగుచూ, దానికి జీవమునిస్తుంది. మరియు అది త్రాగుతూ యుండగా, అది ఎదుగుతుంది. మరియు అది సంపూర్ణముగా మొగ్గలు వేయువరకు, అది పైకి ఎదుగుతుంది. ఈ యుగములో సంఘము సరిగ్గా వికసించినట్లుగా, మరియు మనము త్రాగుచూ యుండగా, మనము ఎదుగుతాము. అయితే చెట్టు త్రాగుటకు నిరాకరించినట్టైతే, అప్పుడు చెట్టు పెరగలేదు. ఇప్పుడు మీరు వ్యక్తిగతముగా నమ్మినట్లతే! (1)

ఒక చిన్నచెట్టు, ఒక అర్ అంగుళము కంటే ఎంతమాత్రము ఎత్తులేదు, మీరు గమనించారా, ఎన్నడైనా ఆ చెట్టు లోయుండబోయే ప్రతి బేరిపండు, అప్పుడే ఆ చెట్టులో యుండి యున్నది? అది కాదా? అవి ఎక్కడ నుండి వస్తాయి?

అది నేలలో నాటబడియున్నది, అది ఎదగవలసియున్నది, మరియు అది త్రాగవలసి యున్నది. అది భూమి యొక్కనీటి నుండి త్రాగుతుంది, అక్కడ నుండి పోషక పధార్ధములను తెస్తాయి. అది దానికి నియమించబడిన భాగమునుండి త్రాగు తుంది. కాబట్టి అది ఎంత ఎక్కువగా త్రాగుతుందో, అంత ఎక్కువుగా అది

బయటకు నెట్టుకొంటుంది. అది ఆకులను బయటకు నెట్టుతుంది. అది కొమ్మలను ముందుకు నెట్టుతుంది, మొగ్గలను ముందుకు నెట్టుతుంది, తరువాత భేరి పండ్లను ముందుకు నెట్టుతుంది.

బాగున్నది. ఆ విధముగానే ఒక క్రైస్తవుడున్నాడు, మనము క్రీస్తుయేసులో హరించని జీవపు ఊటలో నాటబడినపుడు అప్పుడు మనకు అవసరమైన సమస్తము మనలోనేయున్నది (కొలస్సీ 2:3) మనము చక్కగా త్రాగుచూ బయటకు విస్తరించాలి, త్రాగుచూ బయటకు విస్తరించాలి. "మనకు ఎక్కువదేవుడు అవసరమైయున్నట్లైతే, సరిగ్గా త్రాగుచూ బయటకు నెట్టుకొనుము. మనకు స్వస్థత అవసరమైయున్నట్లైతే చక్కగా త్రాగుచూ బయటకు నెట్టుకొనుము. అంతమట్టుకే. (2)

'తిన్నగా అది మీ హృదయములో స్థిరపడినట్లైతే చక్రాల కుర్చీలలోయున్న మీరు, మంచముల మీదయున్న మీరు, బయట గుండె జబ్బుతో, కాన్సర్‌తో యున్న మీరు, దూరములో రేడియోలో వింటున్న వారు హాస్పిటల్స్‌లో యున్నవారు, మీరు ఎక్కడ యున్నప్పటికి దేవుని వాక్యమును మీ హృదయములో స్వీకరించగలిగినట్లైతే, (రోమా 10:8-10), మరియు దేవుడు దానిని నీకిచ్చినందుకు స్తుతులతో, కృతజ్ఞతలతో దానికి నీరుకట్టుము, ఆ విత్తనము దేనికి ప్రాధాన్యత వహిస్తుందో, ఆ చెట్టులోనికి అది ఎదుగుతుంది. స్వస్థతయైనా, రక్షణయైనా అది దేనికొరకైనా, ఆ చెట్టు పుష్పిస్తుంది.

అయితే నీవు తప్పకత్రాగవలసియున్నది. నీవు తప్పక దానికి నీరు కట్టాలి, దానిని పోషించాలి, మరియు దానిని ఎదగనివ్వాలి. మరియు నీవు దేవుని ఎంత ఎక్కువగా నమ్ముతావో... నీవు చక్రాల కుర్చీలో యున్నట్లైతే, హాస్పిటల్లో యున్నట్లైతే, మరియు ఎంతో పక్షవాతముతో కనీసము ఒక్క వ్రేలును కూడా కదపలేని స్థితిలో యువపైతే, సరిగ్గా ఆ ఒక్క వ్రేలిని దేవుని మహిమార్థమై కదుపుచూ యుండుము. రేపు నీ చేతిని కదుపుతావు. తరువాత రోజు నీహస్తాన్ని కదుపుతావు. నీవు దానికి నీరు కడుతున్నట్లైతే, నీవు అతి త్వరలో కదులుచూ, బయటకు నెట్టుకొంటూ, ఇంకా పెద్దగా, ఇంకా పెద్దగా ఎదుగుతూ యుంటావు. దేవుని వాక్యమును తీసుకొనుము. అది ఒక విత్తనమైయున్నది. నిశ్చయముగా అది ఒక విత్తనము.

మనము చదువుచుండినట్లుగా, దేవుడు అబ్రహాముకు ఒక వాగ్దానమునిచ్చి యున్నాడు. ఎఎమరియు అబ్రహాము ఆ విత్తనమును, వాగ్దానమును లోనికి రానిచ్చాడు, మరియు బిడ్డను బట్టి, దేవునికిస్తుతులతో కృతజ్ఞతలతో దానిని నీరు కట్టుచుండెను, మరియు ఇరువది ఐదు సంవత్సరములు కనిపెట్టెను (రోమా 4:16–25), అయితే ఆ చెట్టు సరిగ్గా అలాగునే ముందుకు వచ్చింది, ఏలయనగా విశ్వాసముతో అతడు దానికి నీరుకట్టెను (3)

నీకు తెలుసా, నీవు యవ్వనస్థుడుగా యున్నప్పుడు, నీవు ఎదుగుతున్న నొప్పులను కలిగి యున్నావని వారన్నారు. నాభాము ఏమిటో మీకు తెలుసా. నాభావము నీవు ఇంకా కొంచెము పెద్దవాడవగుచున్నావు. నీకు తెలుసా, నీచేతులు నిన్ను బాధిస్తాయి. మరియు నీవు ఎదుగుచుండగా నీ కాళ్ళు నిన్ను బాధిస్తాయి, పిల్లలారా, నేను దానిని కలిగి యున్నాను. అన్ని వేళలా నేను ఇంకా పెద్దవాడనగుచున్నాను.

కొన్నిసార్లు, మనము దేవుని యొక్క రాజ్యములోనికి జన్మించినపుడు (క్రీస్తు), స్త్రీ పురుషులుగా మారుతున్నప్పుడు, మనము ఎదుగుచున్న నొప్పులను కలిగి యుంటాము. (ఎఫెసీ ఎ 2:19–22) కాని దాని విషయమేమంటే అది భాధిస్తుంది, దీని సంగతి ఏమనగా, అది నిన్ను సంతోషించునట్లు, ఆనందిచునట్లు చేస్తుంది. అది ఎదుగుతున్న నొప్పులై యున్నవి. నీవు బయటకు వెళ్ళుచున్నావు. నీవు పెద్దవాడవగు చున్నావు. నీ సంగతులను పరీక్షిస్తావు.

ఇప్పుడు నీవు వెడల్పైన బుజములను కలిగియున్నావు; దానిని గూర్చి ఏమియు భావములేదు. కాని నీవు ఇక్కడ వెడల్పుగాయున్నాము, ఇక్కడ దీనిలో తప్పకనీవు బయటకు విస్తరించాలి. నీ యొక్క అంతరములో, హృదయములో, ఇంకా పెద్దగా మారాలి. క్రీస్తు హృదయములోనికి వచ్చినపుడు, తరువాత ఆయన నోటిలోకివస్తాడు, తరువాత ఆయన కన్నులలోనికి వస్తాడు. మరియు ఆయన మనస్సులోనికి వస్తాడు. ఆయన నీ నోటిలోనికి వస్తాడు. నీవు వేరుగా మాట్లాడునట్లు నిన్ను చేస్తాడు. నీవు మునుపు మాట్లాడినట్లుగా మాట్లాడవు. క్రీస్తు నీ నోటిలోనికి వచ్చాడు. ఇప్పుడు నీ హృదయములో నుండి ఎదిగియున్నాడు. నీ నోటికి కళ్ళెము పెట్టువరకు నీ ప్రేమను నీవు ఆయన కొరకు కలిగియుంటావు. సోదరుడా, అది ఒక గొప్పకార్యము. అప్పుడు

తరువాత విషయము నీకు తెలుసా, అది నీకన్నులలోనికి ఎదుగుతుంది. తరువాత విషయము నీకు తెలుసా, నీవు కనుగొనే దేమంటే, నీవు చూసే ఆపాత కామవాంఛ కార్యముల నుండి, నీ తలను త్రిప్పివేస్తావు. నీవు ఎదుగుచున్నావు (ఎఫెసీ 4:15-16, 5:3-5),

అప్పుడు మొదటి విషయము నీకు తెలుసా, నీవు నీతలను ఇంకనూ ప్రక్కకు త్రిప్పుతావు, కాని నీవు దానిని గూర్చి ఆలోచిస్తున్నావు, చూడండి? అది నీ మనస్సులోనికి ఎదుగుతుంది; నీవు కనీసము దానిని గూర్చి ఆలోచన చెయ్యవు. అప్పుడు నీవు పెద్దకుర్రవాడివయ్యావు (1) యోహాను 2:12-14) ఇప్పుడు నీవు సంపూర్ణమైన పరిపక్వమైన మనిషిగామారుచూ, ప్రభువు కొరకు జీవిస్తున్నావు. కాబట్టి అప్పుడు, నీవు క్రీస్తులో యున్నావు. ఒక నూతన సృష్టి (2 కొరింధీ 5:17)

క్రీస్తుయేసులో సంపూర్ణముగా పరిపక్వము చెందువరకు, మనము తప్పక బలహీనులతో పోరాడవలసియున్నది. (అ॥కా॥ 20:35, 1థెస్స 5:14) అప్పుడు వారు సైనికులైయున్నారు. అప్పుడు వారు సర్వాంగ కవచమును వారి మీద కలిగి యున్నారు (ఎఫెసీ 6:10-18). వారి గూర్చి మాట్లాడండి, వారిని గాయపర్చవద్దు. వారిని చూసి నవ్వినా, వారిని ఎగతాళి చేసినా, వారు దానిని గూర్చి పట్టించుకొనరు. వారు ఒకటి కలిగియున్నారు. వాళ్ళు ఎంత పెద్ద వారనగా మై ఎంతో నిండైన మహిమతో యున్నారు (యోహాను 17:22-23) వారు చేయవలసిన ఒకే ఒకకార్యము ఏమనగా, ఈ పాత మాంసవస్త్రమును విడిచిపెట్టుటయే, మరియు తిన్నగా మహిమ లోనికి ముందుకు వెళ్ళుటయే. ఎవరో అన్నారు. "నీకు తెలుసా, ఎవరోనిన్ను (శ్రీమతి జోన్స్) ఒక వేషధారి అన్నారు?" అన్నారా? మంచింది. దేవుడు వారిని దీవించును గాక", "నీకు తెలుసా, ఫలానా ఫలానా సంఘములో, జరుగకూడని కొన్ని సంగతులు జరుగుచున్నాయి?"

'సరే, నేను దాని కొరకు ప్రార్థిస్తాను." చూడండి? పెద్దవాడు. ఓ, నీవు చిన్నవాడవైనట్లైతే, అప్పుడు నీవంటావు," ఓ, అలాగా? దానిలోనికి నన్ను వెళ్ళనివ్వండి. ఏవైపున నేను తప్పక చేరాలోచూస్తాను? చూడండి? అక్కడే నీవు ఇబ్బందిలో పడతావు. అక్కడే నీవు పరిపక్వము కాలేవు.

కాని తగినంతగా నీవు పెద్ద వాడవైనప్పుడు, నీవు తగినంతగా దీర్ఘమైన వాడవైనప్పుడు, బయటకు ఉబ్బిపోయిన వాడవైనప్పుడు, ఉబ్బిపోవుట మాత్రమే కాకుండా, బయటకు ఎదిగిన వాడవైనప్పుడు, క్రీస్తునీలో ఎదుగుచున్నాడు (గలతీ 4:19), ఎదుగుచున్న మత్సరాన్ని, బయటకు తీసి వేస్తూ, అది బయటకు నెట్టుకొని వచ్చుచున్నది... దేవుడు లోనికి వచ్చునట్లుగా, అది సరిగ్గా బయటకు నెట్టుతుంది. నీవంటావు, ఓ అది ఎంతచిన్న పిల్లకాయి చేష్టలుగా వున్నవి. అలా వాదించుట, రచ్చచేయుట, అది ఎంత పిల్లతనముగాయున్నది (1 కొరింధీ 3:1-7). కాని మొదటి కార్యము నీకు తెలుసా, నీవు సరిగ్గా దానిపైకి ఎదుగుచున్నావు. దానికి ఎంత మాత్రము నీలో చోటులేదు. "ఓ, దానిని చూచుటకు నేను అసహ్యాపడతాను, మరియు దానిని నేను ద్వేషిస్తాను (అనగా అది నాకు ఇష్టములేదు తె?త?దారుడు). అయితే నీకు తెలుసా, నేను సరిగ్గా ఎంత కలిగియున్నాననగా, ఇక ఎంత మాత్రము నేను దానిని పట్టించుకొనను." నీవు ఎదుగుచున్నావు. అవునండి. (4)

నీలో ముగ్గరు మనుషులున్నారు బయటది శరీరమైయున్నది. నీవు ఐదు పంచేంద్రియములను కలిగియున్నావు. అదే మనగా నీవు వాటితొ నీ భూసంభమైన గృహమును తాకు తావు. దానిలోపల మనస్సుయున్నది అక్కడ ఐదు పంచేంద్రియము లున్నవి, ప్రేమ, మరియు మనస్సాక్షి, అవి (5) నీవు ఆత్మసంభమైన లోకమును దానితో తాకు తావు. (6) కాని దానిలోపట ఆత్మయున్నది.

గుర్తుంచుకోండి, "వర్షము నీతి మంతుల మీదను మరియు అన్యాయస్థుల మీదను కురియుచున్నది." (మత్తయి 5:43-47). అదే వర్షము గోధుమను పండించుచున్నది మరియు గురుగును కూడా పండించుచున్నది. చూడండి? అది ఏమిటి? ఆ విత్తనము లోపల ఒక స్వభావమున్నది, మరియు ఆ స్వభావము ప్రదర్శించ బడుతుంది, దానికై అది ప్రదర్శించబడుతుంది. అది తిన్నగా అదే పొలములో, గురుగులు కలుపు మొక్కలతో పాటు అక్కడ యుంటుంది. గోధుమలు మరియు గురుగులు ఏకముగా అక్కడ నిలబడి, ఎంత సంతోషించాలో అంతసంతోషిస్తాయి. దాని తలక్రిందికి వాల్చబడింది. అది నీరుకొరకు ఆకలి గొనుచున్నది. వర్షము వచ్చినప్పుడు, గోధుమలు కేకలు వేసినంతగా, గురుగులు కూడా కేకలు వేస్తాయి. "కాని వారిఫలములను బట్టి మీరు వారిని తెలుసుకొంటారు." (మత్తయి 7:15-20) (5)

ఒక సారి నేను సోదరుడు యోహానుతో నేను నిలబడిన్నాను. అతడు ఒక చెట్టును నాకు చూపించాడు. ఆ చెట్టుమీద అది బత్తాయి కాయలు నిమ్మకాయలు, నారింజకాయలు, ఎ కమలా కాయలను అది కలిగియున్నది. నేనన్నాను. అయితే యోహాను సోదరుడా, నేను నిన్ను ఒకటి అడుగగోరుచున్నాను. ఇప్పుడు అవి ముందుకు వచ్చినపుడు, వాటి కొమ్మలను మరలా చేసినపుడు, నేనన్నాను. అవన్నియు నారింజ కాయలుగా యుండగోరుచున్నవా? అతడున్నాడు. లేదు, దానిలోని ప్రతిచిన్న కొమ్మ నరకబడి, ఆ చెట్టులోనికి అంటుకట్టబడియున్నవి. అది నిమ్మకమయైనట్లైతే, అది నిమ్మకాయలు కాస్తుంది. నేనన్నాను. కాని ఒక వేళ ఆ అసలైన చెట్టు, మరొక కొమ్మను ముందుకు వేసినట్లైతే? అతడున్నాడు. “అవి నారింజకాయలను కాస్తాయి.” అది సత్యము.

కాబట్టి సోదరుడా, మనము శాఖద్వారా ఖాతాలోడబ్బులేదని త్రిప్పి పంప బడగలము. అదే మనము కలిగియున్నది. మనము శాఖాసంభంధమైన ఫలమును ఫలించుచున్నాము. మనము శాఖా సంభంధమైన ఋజువు కలిగియున్నాము. కానినీవు ద్రాక్షావల్లిలో ముందువచ్చినట్లైతే, అది క్రీస్తులో నిన్ను ఒక నూతన సృష్టిగా ముందుకు ఉంచుతుంది. నీవు క్రీస్తుయొక్క జీవమును కలిగియుంటావు (కొలస్సీ 3:1-4). కాబట్టి సహాయము చేయుము. నీవు చేస్తావు. సత్యము వారు ప్రారంభములో కలిగి యున్న అదే అనుభవమును నీవు కలిగియుంటావు. ఆమెన్. అది సత్యమై యున్నదని నాకుతెలుసు. (7)

మొదటగా, నీవు తప్పక తిరిగి జన్మించాలి (1 పేతురు 1:23), మరియు తరువాత నీవు తిరిగి జన్మించినపుడు, నీవు విశ్వాసమును కలిగియుంటావు (2 కొరింథీ 4:13) నీవు వాక్యమును నమ్ముతావు. నీవు తిరిగి జన్మించనంతవరకు, నీవు దానికి వ్యతిరేకముగా వాదిస్తావు. నీవు మత పరముగా మొగ్గు చూపినట్లైతే, నీవు కొంత మానవజ్ఞానమును కలిగియున్నావు. నీవు తప్పక సరైన దానిని చేయాలి. నీవు ఎన్నడూ దేవుని వాక్యము మీద సమ్మతించలేవు. నీవు ఎన్నడూ దానిని చేయలేవు. నీవు తప్పక తిరిగి జన్మించవలసియున్నది. తిరిగి జన్మించినప్పుడు, అది విశ్వాసమును ఉత్పత్తి చేస్తుంది. మంచిది అప్పుడు, నీవు విశ్వాసమును పొందిన తరువాత తరువాత నీవు సరిగ్గా ఎదిగే క్రమములో యున్నావు.

ఇప్పుడు అనేక మంది ప్రజలు వేధిక పైకి వెళ్ళి ప్రార్థించి, ఇలా అంటారు, "ప్రభువా, నన్ను క్షమించు." మరియు ఒక గొప్ప శుద్ధీకరణ అనుభవము వారి మీదకు వస్తుంది. అప్పుడు నీవు గొప్ప సమయమును కలిగియుంటావు, వేదిక మీద నుండి లేచి కేకలు వేస్తావు. వెనుకకు వెళ్ళి " దేవునికి స్తుతులు, నేను దానిని పొందాను," అంటావు. లేదు, నీవు సరిగ్గా ఎదిగే స్థానములో యున్నావు. నీవు ఇంకా ఏమియు చేయలేదు. చూడండి? నీవు చేసిన ఒకే కార్యమేమనగా, నీవు సరిగ్గాపునాధిని వేసియున్నావు.

ఇప్పుడు నీవు గృహమును నిర్మించబోవుచున్నావు, మరియు నీవు వునాధిని వేయుచున్నావు." కుర్రవాడా, నేను దానిని పొందాను," అంటావు. నీవు నీ గృహమును ముందుకు నిర్మించుటకు, నీవు పునాధిని కలిగియున్నావు. ఇప్పుడు నీవు తప్పక ఒక గృహమును నిర్మించాలి. ఒక గృహము. ఈ పునాధి మొదటిది. క్రైస్తవ్యము యొక్క పునాది ఏమిటి? దేవుని వాక్యమునందలి విశ్వాసము, అదే నీ పునాది. అప్పుడు నీవు ఎదుగుట ప్రారంభిస్తావు. అప్పుడు నీవు ఆరంభిస్తావు. ఈ పునాధికి నీవు కలుపుట ప్రారంభిస్తావు (2 పేతురు 1:3-11).

ఈ ఆత్మ సంభంధమైన మనిషి, ఎదుగుచున్నాడు, ముందుకు సాగుటకు ఏదో తినవలసియున్నది. అదే దేవుని యొక్క వాక్యము. ప్రతి దేవుని యొక్కమాట అని నేను నమ్ముతాను. (8)

వర్తమానము సరియైయున్నట్లైతే, దానిలోనికి రండి, అది సరికాకపోయినట్లైతే, దానిలో నుండి బయటకు వెళ్ళండి మరియు ఎక్కడ సరిగాయున్నదో చూడండి. నిశ్చయముగా దేవుడు దేవుడై యున్నట్లైతే ఆయనను సేవించండి. అయితే ఒకే సారి నీవు సిరిని మరియు దేవుని సేవించలేవు (మత్తయి 6:24) కాబట్టి మనము దేవుని సేవిద్దాము. ఒప్పింపబడిన తరువాత మరియు అప్పుడు శ్రద్ధవహించండి. అప్పుడు సంఘము నిజముగా ఎదుగుటకు వెళుతుంది. కారణము నీవు బయటకు వెళ్ళి నీవు తేగలిగిన ప్రతిఒక్కరిని నీవు లోనికి తెస్తావు.

కాని నీవు చుట్టూ వెళ్ళి, బాగా ఉంది, అది భోధకుని యొక్కపనియైయున్నది. అని చెప్పినపుడు, అది భోధకుని యొక్కపనికాదు. అది ప్రతిఒక్కరి పనియైయున్నది.

నిజము తిరిగి జన్మించిన ప్రతి క్రైస్తవుడు, వారిలో అదే ఆత్మను కలిగియున్నాడు. లోదకుడు వరము కలిగిన వాడైయుండవచ్చు. కాని అది కేవలము పరిశుద్ధాత్మ వరము, పరిశుద్ధాత్మ కాదు. పరిశుద్ధాత్మ యొక్క వరము. భోధకులు, ప్రవక్తలుగా, ఉపదేశకులుగా, సువార్తికులుగా మరియు కాపరులుగా పిలవబడ్డారు. వారి పరిశు ద్ధాతును పొందుతారు, మరియు తరువాత ఈ కార్యములను చేయు వరమును పొందుతారు (ఎఫెసీ 4:11-16). వారందరూ ఆయనకు పిల్లలైయున్నారు. అది ఖచ్చితముగా సత్యము, నీ సరియైన స్థానము, క్రీస్తుయేసులో పరలోకపు స్థలములలో, ఇప్పుడే ప్రతిశక్తితో కూర్చొని యున్నది (ఎఫెసీ 2:1-7; ఎఫెసీ 3:20-21). (9)

ఇప్పుడు మనము ఆ దేవుని యొక్క గుణలక్షణములమై యున్నాము. మనము ఆచారముల ద్వారా జీవించలేము. సంఘు శాఖావాదము ద్వారా మనము జీవించలేము. మనము తప్పకు వాక్యము ద్వారా జీవించవలసి యున్నది. ఏలయనగా వధువు, పెండ్లి కుమారునిలో భాగమైయున్నది, ఏ భార్యమైనా తన భర్తలో భాగమై యున్నట్లుగానే, అందుచేత, మనము తప్పకు ఆ వాక్య వధువుగా యుండాలి. ఆ వాక్యవధువనగా యేమిటి? ఈ ఘడియ యొక్క ప్రత్యక్షతయే వధువు, ఒక సిద్ధాంతము కాదు లేక ఒక సంఘుశాఖకాదు; కాని జీవించుచున్న ఒక దైవోక్తియైయున్నది, సజీవమైన దేవుని గుణలక్షణమై యున్నది, ఇప్పుడు మనము జీవించుచున్న ఘడియలో వధువు యొక్క నిర్మాణములో, దేవుని యొక్క గుణలక్షణములను లోకమునకు ప్రదర్శించబడుచూ వ్యక్తపర్చబడుచున్నవి. మనము వ్యక్తపర్చిన గుణలక్షణములను మార్టిన్ లూధర్ వ్యక్తపర్చలేక పోయెను, కారణమేమనగా అది ఆరంభములో యున్నది, పునరుత్థానమువలె, అది భూమిలోనికి వెళ్ళిన గోధుమ గింజవలెయున్నది.

ప్రతి యుగములో, సంఘము ఎదుగుచున్నది. అది దానికి కేటాయించిన లేఖనము అక్కడ యున్నది. కాబట్టి, దేవుడు, పరిశుద్ధాత్మ ద్వారా, ఆయన వాక్యమును బయలు పర్చుచూ, దానిని ప్రత్యక్షపర్చుట ద్వారా, అది సత్యమని ఋజువు చేయుచున్నాడు. ఆయనే స్వయముగా, అది వాగ్దానము చేయబడిన దినమునకు, అందజేయుట ద్వారా, అది ఆయన వాక్యమైయున్నదని చూపుచున్నాడు. మీరు చూడండి, పూర్తి ప్రణాళిక, పూర్తి సంఘము, ప్రత్యక్షతపై నిర్మించబడియున్నది.

యేసు మత్తయి 16:13-18లో చెప్పినట్లుగా, "రక్తమాంసములు నీకు దానిని బయలు పర్చలేదు, కాని పరలోకమందున్న నా తండ్రియే నీకు దానిని బయలుపర్చాడు." అది ఏమైయున్నది? ఆయన ఎవరైయున్నారో ఒక ప్రత్యక్షత మరియు ఈ బండమీద నా సంఘమును కట్టుదును, మరియు పాతాళలోక ద్వారములు దాని యెదుట నిలబడజాలవు.". ఈ ఘడియలోని యేసుక్రీస్తుయొక్క ప్రత్యక్షత; ఆయన మరొక ఘడియలో ఏమైయుండెనో అదికాదు! ఇప్పుడు ఆయన ఏమైయున్నాడు, బైబిలు ఏమని వ్యక్తపర్చుతుంది. అది వధువులో, సంపూర్ణ స్వరూపములోనికి ఎదుగుచున్నది. అందుచేత, గోధుమ గింజ (యేసు క్రీస్తు)

నేలలో పడవలసి యుండగా (యోహాను 12:24-26), ఆలాగుననే వధువు కూడా చీకటియుగముల గుండా నేలలో పడవలసియుండెను. నేలలో పడే ఏ గోధుమయైనా తప్పక చనిపోవాలి. లేనిచో అది తన్నుతాను ఉత్పత్తిచేసికొనలేదు. పునరుత్పత్తి చేసుకొనలేదు. పరిశుద్ధాత్మను పంపుట ద్వారా పెంతికొస్తు దినమున ఆయన స్థాపించిన గొప్ప సంఘము, లూథర్ యుగములో మరలా తిరిగి లేచుటకు గాను, మరియు ఈ చివరిదినములలో, యేసుక్రీస్తు యొక్క వధువుగా సంపూర్ణమైన స్వరూపములోనికి వచ్చుటకు గాను, పాత సాక్షులవలె శ్రమపడి భూమి యొక్క దూళిలోనికి చీకటి యుగములోనికి వెళ్ళ వలసియుండెను చూశారా? అక్కడ మరొక మార్గము లేదు.....అందుచేత, వధువు ఎత్తబడుటలో ముందుకు వస్తుంది. అదంతయూ ముందుగానే దేవుని చేత నిర్ణయించబడి, అంతా బలపర్చబడియున్నది. ఆదినుండియు ప్రతి మనిషిని, ప్రతిస్థలమును, ఎవరు కూర్చుంటారో, దానంటిని గూర్చి ఆయన ఎరుగును. అదంతయూ ముందుగానే నిర్ణయించబడింది. అది అక్కడయుంటుందని దేవుడు ఎరిగియుండెను (రోమా 8:25-29) ఆయన విధానములో దానిని చేశాడు. ఆ ప్రకారము మనము అక్కడకు వెళ్ళినపుడు... ఆయన మన కొరకు స్థలమును సిద్ధపర్చుటకు వెళ్ళియున్నాడు (యోహాను 14:1-3) మనము "అక్కడకు వెళ్ళినపుడు, ఈ ఘడియ సిద్దపర్చబడి యున్నట్లుగానే, అదంతయూ సిద్ధపర్చబడియున్నది. అవును, ఆయన గొప్ప ముందు జ్ఞానము, ఈ కార్యములన్నిటిని ఆయనకు ముందు జ్ఞానము చెపుతుంది. ముందు జ్ఞానము ద్వారా (కీర్తనలు 139:1-18).

ఆయన సర్వాంతరయ్యామి ఎందుకంటే ఆయన సర్వజ్ఞాని; ఆయన సర్వజ్ఞాని కాబట్టి, ఆయన సర్వాంతరయ్యామియై యున్నాడు. అందుచేత ఆయన ముందు జ్ఞానము... ఆయన ఒక జీవియై యున్నందున, అన్నిటిని ఎరిగినవాడై అప్పుడు ఆయన సర్వాంతరయ్యామియై యున్నాడు. ఎవేలయనగా ఆయన అన్నిటిని ఎరిగినవాడు.

ఇప్పుడు, నీవు, నీ జన్మనుండి ఎదిగియున్నావు. నీవు జన్మించినపుడు, నీవు ఈ లోకమునకు హాజరుపర్చబడ్డావు. ఈ భూమి మీద ఇక్కడ నీవు ఉండబోవు చున్నావని, మరియు నీజన్మనుండి పరిపక్వతకు ఎదిగియున్నావని, ఆయన ఎరిగి యుండెను. నీ బాల్యదశలో, నీ యవ్వనస్త్రీ దశలో, నీ యవ్వన బాలునిదశలో నీకు అది ఎంతో వింతగా కనబడింది, ఇప్పుడు అవి ఎంతో నిజముగా వున్నవి. నీవు ఒక బాలుడిగా యుండగా, నీవు దానిని గ్రహించలేక పోయావు. కాని ఇప్పుడు, నీవు పెద్దవాడవగు చుండగా, సమస్తము సరిగ్గా యుంచబడి యున్నదని, నీవు గ్రహిస్తూ కనుగొనుచున్నావు. మరియు నీవు, ఇప్పుడు అది నీకు ఎంతో భావమునిస్తుంది.

కాబట్టి అది నీ ఆత్మీయపుట్టుకలోయున్నది, నీవు ఒక చిన్న బాలుడిగా యున్నపుడు, నీవు గ్రహించని పనులను నీవు చేసియున్నావు ఇప్పుడు బలఫీఠము నొద్దకు వచ్చావు. నీవు నీ జీవితమును క్రీస్తుకు ఇచ్చియున్నావు. నీవు అలాంటి వింతయైన కార్యములను చేస్తున్నావు. నీవు దానిని ఎందుకు చేశావో ఆశ్చర్యపడతావు. కాని కొద్దికాలమునకు, నీవు పరిపక్వమైనప్పుడు, ఒక పరిపక్వమైన క్రైస్తవుడిగా మారినప్పుడు, అప్పుడు నీకు అర్ధమైనది. చూడండి? అక్కడ ఏదో దానిని పైకి ఏరుకొన్నది. నీవు దానిని ఎందుకు చేయవలసి వచ్చిందో, నీవు చూశావా, నీ ఆత్మ సంభంధమైన పుట్టుక! నీ సహజమైన పుట్టుక, ఆత్మ సంభమైన పుట్టుకకు మాధిరిగా యున్నది. అది ఎంత చక్కగా నీ జీవితమునకు అమర్చబడి యున్నదో, నీవు ఎదుగుచుండగా  సమస్తమూ నీకు చక్కగా అమర్చబడింది. కారణమేమనగా నీవు దాని కొరకు తయారు చేయబడ్డావు.  అది ఒక వింతైన సంగతి. కాదా, ఆ రాత్రి నీవు ఆగుడారపు కూటములోనికి, ఆ చిన్న కూడికలోనికి లేక ఆచిన్న సంఘము లోనికి, ఆ నందులో తత్తరిల్లుచూ వచ్చావు, మరియు ఒక నిర్ణీతమైన అంశమును ఏదో భోధకుడు భోధించగా, నీవు తిన్నగా బలిపీఠము నొద్ద పడిపోయావు చూడు?

జగత్తు పునాధికి ముందే అది దేవునికి తెలుసు. అది నీకు వింతగా కనబడుతుంది. ఎందుచేత నీవు దానిని అప్పుడు చేశావు. కాని ఇప్పుడు నీకు అర్ధమగుచున్నదిబీ ఏమి సంభవించియున్నదో నీవు తెలుసుకొన్నావు. అది నీజీవితములో ఎంతో అమరికగా యున్నది, మరియు రాబోవు ఎ జీవితములో కూడా అది అమరికగా యుంటుంది. నీవు పరిపక్వమగుచుండగా ఈ ప్రపంచము, దాని జీవితము పురోగతి చెందుచున్నట్లుగా కనబడుతుంది. సమస్తము నీతో చక్కగా వెళ్ళు చున్నట్లుగా కనబడు చున్నది.

నీవంటావు, "బ్రెన్హాం, సోదరుడా, నాతల్లి మరియు నా తండ్రి సంగతి ఏమిటి, నాప్రజల సంగతి ఏమిటి, నా సంఘశాఖ సంగతి ఏమిటి, వాళ్ళు ఏమి చేస్తారు? వాళ్ళు నన్ను బయటకు త్రోసేస్తారు. "నీవు ముందుకు చూడలేక పోయినట్లైతే, పైకిచూడు. ముందుకు చూడటానికి ప్రయత్నము చేయవద్దు, ఎలాగైనా, నీ చేతిని ఆయన చేతిలో ఉంచుము. ఆయన నిన్ను నడుపనిమ్ము, పైకి చూడుము. ముందుకు చూడవద్దు. నీవంటావు, "ఎందుకు, ఇతరులు నాపొడవైన జుట్టును బట్టి, పొట్టి బట్టలు తీసి వేయుటను బట్టి, సంఘమును విడిచిపెట్టుటను గూర్చినన్ను, ఎగతాళిచేస్తారు." ఆయన నామము కొరకు శ్రమపడుట, ఆయన మహిమ కొరకైన ఎదుగుచున్న నొప్పులై యున్నవి. అవును, ఆయన వాక్యము కొరకు శ్రమపడుట, ఆయన కృపయొక్క ఎదుగుచున్న నొప్పులై యున్నవి అవునండి! కొంచెము గుర్తుంచుకోండి. అది నీకు ఇవ్వబడిన దేవుని యొక్క కృపయై యున్నది. (ఫిలిప్పీ 1:29:30) (10)

నేను చిన్న బాలుడుగా బయట ఆనది ఒడ్డున కూర్చొన్నప్పుడు నాకు గుర్తున్నది. మరియు నేను అక్కడ కూర్చొని, రాత్రి వేళ చుట్టూ చూసేవాడను. నా తల్లి, తండ్రీ ఇప్పుడు వారు విశ్రాంతిలోనికి వెళ్ళియున్నారు. ఆదినములలో వారు పాపులై యున్నారు, మా గృహములో ఏమాత్రము క్రైస్తవ్వములేదు. ఓ అయ్యో త్రాగుట, పార్టీలు, అలాగు కొనసాగేవారు! అదినన్ను రోగిగా చేసింది. నేను నా లంతను తీసుకొని వాళ్ళ విందులు ముగించబడే వరకు, నేను వేటాడేవాడను, బహుశ ఉదయమున పగటి వెలుగులో ఇంటికి వచ్చేవాడిని. ఇంటికి రాగానే ఆ పార్టీలు ముగించ బడకపోతే, నేను షెడ్పైన నిద్రించి తెల్లవారుటకు ఎదురుచూచేవాడను.

అప్పుడు అసమయములలో, వేసవిలో బయటయున్నప్పుడు, నా పుల్లలను తీసుకొని వాటిని క్రింద ప్రోగుచేసి, ఒక చిన్న గాలి వీచుట కొరకు ఎదురు చూసేవాడను. ఒక వేళ అక్కడ వర్షము పడితే; అక్కడే యుండి, నీళ్ళలో పులలను నిలబెట్టి చేపలు పట్టేవాడను. నా వేట కుక్క అక్కడ పడుకొని యుండేది. నేను అనేవాడను, ఇక్కడ చూడు, నీకు తెలుసా, గత చలికాలము నేను ఇక్కడే ఒక రాత్రి మకాము చేశాను. నేను ఇక్కడే మంటను రాజు బెట్టాను. నా పాతకుక్కను చెట్టునకు కట్టికని పెడుతున్నాను, అక్కడ మంటలుయున్నవి. అది భూమిలోనికి ఐదు అంగుళములు మంచుతో గడ్డ కట్టింది. కాని, అచిన్న పుష్పము, నీవు ఎక్కడ నుండి వచ్చావు? "చూడండి?"

బాగుంది, నీవు ఎక్కడనుండి వచ్చావు? ఇక్కడకు వచ్చి ఎవరు నిన్ను నాటారు? ఏ ఉష్ణ గృహము నుండి వారు నిన్ను తెచ్చారు? లేక దానిని గూర్చి ఏమిటి, నీవు ఎక్కడనుండి వచ్చావు? – "చూడండి? ఆ చిన్న పుష్పము, నేనంటాను, "ఎందుచేత, అది మంచు తో గడ్డకట్టబడింది, మరియు సమస్తము, మరియు నేను దాని మీద మంటలు నిర్మించాను. అది మంచుతో గడ్డ కట్టుటయేగాక, ఆ పెద్ద పాత మొద్దుపై వేడి పదార్థము ఉంచబడింది, మరియు అక్కడ నేను నిన్ను కాల్చివేశాను. అయినా ఇంకనూ నీవు ఇక్కడ యున్నావు. మరియు సజీవముగా యున్నావు. నీవు ఎక్కడ నుండి వచ్చి యున్నావు?

అది ఎక్కడ యున్నది? అక్కడ మరొక విలియం బ్రెన్‌హాం యున్నాడు. చూడండి? ఒక చిన్న నిత్యజీవపు రవ్వ, దేవుని యొక్క జీవకణముల నుండి అక్కడ యుంచబడింది. దేవుని యొక్క వాక్యము అక్కడ యుంచబడింది. మీలో ప్రతి ఒక్కరూ దానివలె వాటినే ఆలోచించండి. చూడండి. అది పని చేయుచున్నది చూడండి, అది పనిచేయు చున్నది. చూడండి, అది పనిచేయుచున్నది. తరువాత చెట్టు వైపు చూడండి, నేననుకొంటాను, "ఓ, ఆకు, గతసంవత్సరము నీవు రాలిపోయావు, మరలా ఎలా నీవు ఇక్కడకు తిరిగివచ్చావు? నీవు ఎక్కడ నుండి వచ్చావు? ఏది నిన్ను ఇక్కడకు తెచ్చింది?" చూడండి, అది దేహములో పనిచేయుచున్న నిత్యజీవమై యున్నది. ఇప్పుడు, ఒక దినమున నేను ముందుకు వెళుతూ యుండగా, ఆ స్వరము మాట్లాడు చున్నది. "ఎన్నడూ త్రాగవద్దు. పొగత్రాగవద్దు, అవి చేయవద్దు". అప్పటి

యవ్వనస్థులందరు, ఇప్పుడు వృద్ధులయ్యారు. చూడండి, అక్కడ ఏదో కదులు చున్నది. కాని ఇంకనూ అకస్మాత్తుగా నేను పైకి చూసి, ఇలా అన్నాను. "నేను చార్లెస్ బ్రెన్హాం మరియు ఎలా బ్రెన్హాం కుమారుడను కాదు. ఏదో అక్కడ పిలుస్తున్నది". నా చిన్న పక్షిరాజువలె. నేను కోడిపిల్లను కాదు. అదిగో అక్కడ, ఎక్కడో ఏదోయున్నది. ఓ గొప్ప యెహోవా, నీవు ఎవరివైనను దానిని తెరువుము! నేను గృహమునకు రాగోరు చున్నాను నాలో ఏదో అక్కడ పిలుచుచున్నది.

తరువాత నేను తిరిగి జన్మించాను. అక్కడ చిన్న జీవము పడియున్నది, దానిపై జీవ జలము క్రుమ్మరించబడింది, అప్పుడు అది ఎదుగుట ఆరంభమైనది. ఇప్పుడు, ఆ పాత జీవితము క్షమించబడింది, దేవుని యొక్క మరపురాని సముద్రములో ఉంచబడింది, అది ఇక ఎన్నడూ నాకు వ్యతిరేకముగా గుర్తుచేసికొనబడదు (యెషయా 43:25, యెషయా 1:18: హెబ్రీ 8:12) "చూడండి? ఇప్పుడు మనము ఎన్నడూ పాపము చేయని వారముగా, దేవుని యొక్క సన్నిధిలో నీతిమంతులుగా తీర్చబడ్డాము (1 కొరింథీ 6:9-11; రోమా 8:1-2) (11)

Reference:

1. "One In A Million" (65-0424), par 84-87
2. Jesus Christ The Same Yesterday, Today and Forever" (61-0118), par. E22
3. Show Us The Father and it Will Satisfy Us" (59-04-19E), par. E36
4. "Divine Healing" (54-1219M), par. 167-177.
(5) Things That Are To Be* (65-1205), par, 101 102, 11,33-40.
6. Leadership" (65-1207), par, 163-165
7. The Unchangeable God Working in an Unexpectable Way" (62-0120). par. 160-164
[8] The Stature ofa Perfect Man" (62-1014M), par 131-134, 156
9) "Convinced Then Concerned" (62-0118), par, 209-212
[10] "Shalom" (64-0112), par 216 [11f Communion" (65-1212), par 47-53

Spiritual Building - Stone No. 57 (New 2017) from the Revealed Word of this hour, compiled by: Gerd Rodewald, Friendenstr. 69, D-75328 Schomberg, Germany, www.biblebelievers.de,

There's Coming one with a message that's straight on the Bible, and quick work will circle the earth. The Seeds will go in newspapers, reading material, until every predestinated seed of God has heard it. (Bro. Branham in "Conduct-Order-Doctrine".pg.724).

Daniel Kattupalli
(PO) Kuntamukkala, (Via) G.Konduru.
Krishna Dist, A.P.,Pin -521 230.

Cell: 8919519207 email : dkattupalli@gmail.com.